సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 151 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం, 22 అక్టోబర్ 2025 | పేజీలు : 4



## చేతికొచ్చిన వరి నేలపాలు..

- లబోదిబోమంటున్న రైతులు

4



# జూబ్లీహిల్స్ నియోజకవర్గం 40 మంది బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయినర్లు

- ఒకే చెప్పిన ఈసీ
- జాబితాలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, పల్లా.. పేర్లు..

**హైదరాబాద్, మన చౌరాస్తా :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారం కోసం బీఆర్ఎస్ తరపున మొత్తం 40 మంది స్టార్ క్యాంపెయినర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆమోదం తెలిపింది. ఆ పార్టీ జనరల్ సెక్రెటరీ సోమ భరత్ కుమార్ ఇచ్చిన ప్రతిపాదన మేరకు.. వారికి వాహనాల అనుమతికి పాస్‌లను మంజూరు చేశారు. ఈ ఎన్నికల ప్రచారం అక్టోబర్ 18 నుంచి నవంబర్ 9 సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్నది. బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయిన్ల జాబితాలో ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు ఉన్నారు. ఈ జాబితాలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేరు సైతం ఉన్నది. అలాగే, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, టీ శ్రీనివాస్ యాదవ్, వీ ప్రశాంత్ రెడ్డి, జీ జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి, ఎస్ నిరంజన్ రెడ్డి ఉన్నారు. మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావు, వీ శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్ సైతం స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఉన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్లు టీ పద్మారావు గౌడ్, పద్మా దేవేందర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు ఎం కృష్ణ రావు, కేపీ వివేకానంద గౌడ్, డీ సుధీర్ రెడ్డి, డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, కాలేరు వెంకటేశం, పాడి కౌశిక్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, అనిల్ జాదవ్, బండారు లక్ష్మా రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, చింతా ప్రభాకర్ సైతం స్టార్ క్యాంపెయినర్లుగా ఉన్నారు. ఎమ్మెల్సీల్లో దాసోజు శ్రవణ్, ముఠా గోపాల్, శంబీపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, టాటా మధుసూధన్, ఎల్ రమణా, తక్కెలపల్లి రవీందర్ రావు ఉన్నారు. ఎంపీ వద్దిరాజు రవి చంద్ర, మాజీ ఎమ్మెల్యేలు విష్ణు వర్ధన్ రెడ్డి, షకీల్ అమీర్ మొహమ్మద్, మాజీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, షేక్ అబ్దుల్లా సోహైల్ పేర్లు సైతం ఉన్నాయి.

# పోలీసుల త్యాగాలు వెలకట్టలేం..

- సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా

3



# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



4 లో



# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి..

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్
- వరంగల్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్లు

**హనుమకొండ, మన చౌరాస్తా :** శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట నియోజకవర్గాల ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద, స్నేహ శబరిష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సీఎండీ వరుణ్



రెడ్డి, ఎస్.సిసి గ్రూప్ కమాండర్ కర్నల్ సచిన్ అన్నారావు, కర్నల్ రవి, డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, ప్రభాకర్ రావు శ్రీనివాస్, బాలస్వామి, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ.వి శ్రీనివాస్ రావుతో పాటు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు వుంచి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్.ఐ స్పర్జన్ సారధ్యంలో సాయుధ పోలీసులు 'శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను ఆర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమర వీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతినిజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో శాసన సభ్యులు, పోలీసులు, అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళాబృందం సభ్యులు పాల్గోని పోలీసు అమరవీరులకు జోహర్లు అర్పించారు.



# తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేలో పాల్గొనండి

## వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్, మన చౌరాస్తా :** తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ 2047" సిటిజన్ సర్వేను చేపట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈ నెల 25 వ తేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి జిల్లా ప్రజలు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ కోరారు.



# మల్లన్నను దర్శించుకున్న సిద్దిపేట సీపీ

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామిని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఎం. ఎం విజయ్ కుమార్ దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కొమరవెల్లి మల్లన్న ఆలయ విశిష్టత గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ఆలయంలో అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద విద్యార్థులతో ఆశీర్వచనం తీసుకున్నారు. అలాగే స్వామివారి ప్రసాదం స్వామి వారి యొక్క చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్, ఆలయ అర్చకులు సిబ్బంది, చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ శీను, కొమరవెల్లి రాజు, వేద విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన టీజీవో నాయకులు



**హనుమకొండ, మన చౌరాస్తా :** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌ను టీ.జీ.ఓ. నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో క్రియాశీలక పాత్ర పోషించే గెజిటెడ్ అధికారులు జిల్లాను ముందు వరుసలో ఉంచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఓ అధ్యక్షులు శ్రీనివాస్ కుమార్, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వరరావు, మేన శ్రీను, సంజీవరెడ్డి, భాను ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కోల రాజేష్ కుమార్, బాలరాజు, రవీందర్ సింగ్, నవీన్, కోశాధికారి రాజేష్ కుమార్, మాధవరెడ్డి, రఘుపతి రెడ్డి, జయంతి పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

- హెల్త్ కార్డులో ఉన్న అన్ని పరీక్షలు చేయాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- రఘునాథపల్లిలో కలెక్టర్ పర్యటన

**జనగామ, మన చౌరాస్తా :** ఉన్నతమైన విద్యతో పాటు పోషకాహార విలువలతో కూడిన ఆహారం, ఆరోగ్య పరిరక్షణ ముఖ్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండలం లోని కేజీబీవీని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా స్టాఫ్ రిజిస్టర్ ని కలెక్టర్ పరిశీలించి, ఈ రోజు అటెండ్ అయిన టీచర్ల గురించి, సెలవు పెట్టిన వారి గురించి వివరాలను స్పెషల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిచెన్ లోకి వెళ్లి వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు. తాజా కూరగాయలను మాత్రమే వాడాలని, అన్ని సరుకులు తగు పరిమాణంలో ఉండాలని సూచించారు. మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలన్నారు. దిక్సూచి కార్యక్రమంలో భాగంగా రెసిడెన్షియల్ విద్యార్థులకు ఇచ్చిన హెల్త్ కార్డులో నమోదు చేసిన పరీక్షలకు అనుగుణంగా జరుగుతున్న హెల్త్ క్యాంప్ ను కలెక్టర్ పరిశీలించారు. స్థానికంగా ఆసుపత్రి లో మెడికల్ అధికారులు అందుబాటులో ఉంటున్నారా... విద్యార్థులకు కావలసిన టాబ్లెట్లను ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. చివరగా పదో తరగతి క్లాస్ లోకి వెళ్లి విద్యార్థులతో పలు అంశాల మీద కలెక్టర్ మాట్లాడారు. ఇప్పటి వరకు జరిగిన సిలబస్ గురించి, వివిధ టెస్ట్ ల్లో వచ్చిన మార్కులను, ఏ విద్యార్థి ఏ సబ్జెక్ట్ లో వీక్ గా ఉన్నారు.. మొదలగు అంశాల మీద కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ ఫణి కిషోర్, కేజీవీబీ హేమలత పాల్గొన్నారు.



# పోలీసుల త్యాగాలు వెలకట్టలేం..

## సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా

**జనగామ, మన చౌరాస్తా :** శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని కలెక్టర్ రిజ్వన్ బాషా షేక్ అన్నారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రఘునాథపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ముందుగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులను నిర్వహిస్తూ అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని కలెక్టర్ అన్నారు. విరామం లేకుండా అనునిత్యం శ్రమించేది పోలీసులు ఒక్కరే అన్నారు. పోలీస్ అమరుల త్యాగాలను వృథా కానివ్వకుండా, వారి స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం గా విధుల్లో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో మారుతున్న నేర స్వరూపానికి అనుగుణంగా



పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ... అతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ, నేరస్థులను పట్టుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ఏసీపీ పండరి చేతన్, ఘన్ పూర్, వర్ధన్నపేట ఏసీపీలు, రఘునాథపల్లి, నర్మెట్ట, వర్ధన్నపేట, పాలకుర్తి, జనగామ సిఐలు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్‌హెచ్‌వో, తహసీల్దార్ పాల్గొన్నారు.



# విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ ఉర్సు కరీమాబాద్ సెంటర్లో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహాన్ని నిన్న రాత్రి కొంతమంది దుండగలు ధ్వంసం చేయగా బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు ఈ రోజు ఆ ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ మూడు శతాబ్దాల క్రితమే వెనుకబడిన తరగతుల ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప త్యాగశీలి జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కొంతమంది దుండగలు విధ్వంసం చేయడం బాధాకరమని, బీసీ ఉద్యమం ఎదుగుదలను ఓర్వలేని కొంతమంది అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులే వెనుక ఉండి ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని, అలాంటి వ్యక్తులను గుర్తించి పోలీస్ లు కఠినంగా శిక్షించాలని కోరారు. అలాగే ప్రభుత్వం బాధ్యత తీసుకొని వెంటనే కొత్త పూలే విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి ఘటనలు పునరావృతమైతే బీసీ జేఏసీ ఉపేక్షించదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్ బోనగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ దొడ్డపల్లి రఘుపతి, జేఏసీ సభ్యులు కురుమిళ్ల శ్రీనివాస్ గౌడ్, చాగంటి రమేష్, సమ్మయ్య, పూజారి విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అమరులకు ఘన నివాళి

**జనగామ, మన చౌరాస్తా :** పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా జనగామ పట్టణ మాదిగ కుల సంఘం అధ్యక్షుడు ఉడుగుల కిష్టయ్య ఆధ్వర్యంలో జనగామ జిల్లా చౌరస్తాలో గల పోలీస్ అమరవీరుల స్థూపం కు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మొదటగా అమరులైన పోలీసులకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. కార్యక్రమంలో మాదిగ కుల సంఘం ప్రధాన కార్యదర్శి గాదెపాక రామచందర్, సంఘం ఉపాధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోట్ల నర్సింగరావు, కుల సంఘం సలహాదారులు మల్లిగారి రాజు, బొట్ల మల్లయ్య, ఉడుగుల ఎల్లేష్, కార్యనిర్వహణ కార్యదర్శి తిప్పారపు విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి మిద్దెపాక స్టాలిన్, ఉడుగుల నర్సింహులు, తోకల శ్రీనివాస్, జాలిగం పరశురాములు, గడిపే రాజ్ కుమార్, బొంకూరీ రాకేష్, మేకల యేసు పాదం, దామర జేమ్స్ పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే సర్కారు లక్ష్యం

- **పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రస్థానంలో మరో ముందడుగు పడింది. దేవరుప్పుల మండలంలోని మన్‌పాడ్ గ్రామ శివారు కాశివాడి దగ్గర వేర్ హౌస్ (గోడం) నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి స్వయంగా స్థలాన్ని సందర్శించి అధికారులతో కలిసి పరిశీలించారు. రైతుల పంటల నిల్వ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చారు. గత కొన్ని నెలలుగా రైతుల సమస్యలను సమీక్షించి, గోడాం అవసరాన్ని గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం జరిపిన ఫలితంగా ఈ ప్రాజెక్టు సాధ్యమైంది అని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. 'రైతు పంట పండించి ఇబ్బందులు పడకూడదు. పంట కోసిన తర్వాత నిల్వ సదుపాయం లేక రైతులు నష్టపోతున్నారు. ఈ వేర్ హౌస్ నిర్మాణం పూర్తయితే, రైతులు తమ ధాన్యాన్ని, నూనె గింజలను, పప్పుదినుసులను సురక్షితంగా నిల్వ చేసి తగిన సమయంలో మంచి ధరకు విక్రయించగలరు. ఇది రైతుల ఆదాయాన్ని పెంచి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నాం. రైతు సంతోషం మా ప్రభుత్వ లక్ష్యం..' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో పాటు రెవిన్యూ అధికారులు, దేవరుప్పుల మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## రైతులకు విత్తనాల పంపిణీ

ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమంలో భాగంగా జాతీయ ఆహార భద్రత, పోషణ మిషన్ , వరి జాతీయ తినదగిన నూనెల మిషన్ వేరుశెనగ పథకాల కింద రైతులకు విత్తనాల పంపిణీ చేశారు. జిల్లాలోని మొత్తం 12 మండలాల్లో కూడా విత్తనాల పంపిణీ జరగగా మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి లోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథులుగా హాజరై విత్తనాలు అందజేశారు.




# చేతికొచ్చిన వరి నేలపాలు

బచ్చన్నపేట : మన చౌరాస్తా : మండలంలోని కేసిడిపల్లి, బోనకులూరు, కొడవటూరు, బండనాగారం, కట్కూరు పలు గ్రామాలలో అకాల వర్షంతో వరి కోతల సమయంతో ఒక్కసారిగా వరుడు ప్రతాపం చూపించడంతో ఆరుగాలం పండించిన రైతు గుండె పగిలిపోయింది. ప్రస్తుతం వరి కోతల సమయం ఒక్కసారిగా వర్షం రావడంతో వరి చెల్లెలు మొత్తం నీరు నిలవడంతో వరి కోతలు నిలిచిపోయాయి. వరి కోసే యంత్రం గంటకు 1800 నుంచి 2400 కాగా , నీటిలో కోసే బెల్టు యంత్రాలకు 3000 నుంచి 4000 అవుతుందని రైతులు ఏమి చేయాలో దిక్కుతో ఉన్నారు. వరి కోతలు మొదలై రైతులు తలదన్నుకుంటున్న వేళ అకాల వర్షాలు మరోసారి వ్యవసాయ రంగాన్ని కుదిపేశాయి. ఆశగా ఎదురు చూసిన పంట చేతికి రాకముందే వానల రూపంలో ముప్పు రూపుదాల్చింది. కొన్ని చోట్ల వరి కోసి పొలాల్లో ఉంచిన సమయంలోనే వర్షం రావడంతో పంట తడిసిపోగా, మరికొన్ని చోట్ల కోతకు ముందే వరి చెట్లే నేలకొరిగాయి. ఒక ఏడంతా కష్టపడి సాగు చేశాం. డీజిల్ ధరలు, ఎరువుల ఖర్చులు భరించాం. ఇప్పుడు చేతికి రాని పంట చూసి మనసు బాధతో నిండిపోయింది," అని రైతులు వాపోతున్నారు.



# పీఎస్‌ల పర్యవేక్షణ బాధ్యత ఆ హెచ్ఎంకే ఇవ్వాలి

**బచ్చనపేట, మన చౌరాస్తా :** ప్రాథమిక పాఠశాల పర్యవేక్షణ బాధ్యత పిఎస్ హెడ్మాస్టర్లకే కేటాయించాలని పిఎస్ హెచ్ఎం అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బుర్ర రమేష్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాల పర్యవేక్షణలో భాగంగా పిఎస్ హెచ్ఎం లను నోడల్ ఆఫీసర్లుగా ఎస్జీటీ ఉపాధ్యాయులను మెంబర్స్ గా నియమించాలని, డీఎస్ఈ డైరెక్టర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో జీవో నెం70 ద్వారా ఉత్తర్వులు ఇచ్చిన సందర్భంలో కొన్ని సంఘాలు వ్యతిరేకించడాన్ని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ బాధ్యత హై స్కూల్ ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలని కోరడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం గురించి పూర్తి అవగాహన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మాత్రమే ఉంటుందని , ఆ విషయాన్ని గుర్తించే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతలను పీఎస్ హెచ్ఎం లకు ఇచ్చిందని తెలిపారు. తక్షణమే ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి ప్రాథమిక పాఠశాలల మీద పిఎస్ హెచ్ఎంలు మాత్రమే పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని కోరారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్లుగా, మండల విద్యాధికారులుగా కేవలం పీఎస్ హెచ్ఎం లను మాత్రమే నియమించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.





# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి గ్రామానికి చెందిన మ్యకల యాదగిరి తల్లి మ్యకల యాదమ్మ కొన్ని రోజుల కింద మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి వారి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కొమురవెల్లి గ్రామానికి చెందిన నాయకులు, బీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.




# వివేక్ మృతిపై న్యాయ విచారణ జరిపించాలి

**హుస్నాబాద్, మన చౌరాస్తా :** గురుకుల విద్యార్థి వివేక్ అనుమానాస్పద మృతిపై వెంటనే సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిద్దిపేట సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి మృతిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నా, ఇప్పటివరకు దోషులు గుర్తించకపోవడం పోలీస్ శాఖ నిర్లక్ష్యమని అన్నారు. గురుకుల సెక్రటరీ ఇప్పటి వరకు సంఘటన స్థలాన్ని సందర్శించకపోవడం గురుకుల సంస్థల పనితీరుకు అద్దమని విమర్శించారు. విద్యార్థుల భద్రత పట్ల నిర్లక్ష్యం చూపిన రాష్ట్ర గురుకుల సెక్రటరీని వెంటనే విధుల నుండి తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థి వివేక్ మృతికి బాధ్యులైన వారిని గుర్తించి బహిరంగ ఉరిశిక్ష విధించాలనీ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొదిల కుమారస్వామి, అయిలేని మల్లారెడ్డి, అక్బర్, పొదిల కనకస్వామి, రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు కాల్వల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంపత్ కుటుంబానికి సాయం



**కోహెడ, మన చౌరాస్తా :** ఇటీవల అర్ధాంతరంగా మరణించిన కోహెడ మండల కేంద్రానికి చెందిన రిపోర్టర్, అంబేద్కరిస్ట్ వేల్పుల సంపత్ కుటుంబానికి 'సంపతుల సైన్యం' వాట్సాప్ గ్రూప్ సభ్యులు ఆర్థిక సాయం అందించారు. గ్రూప్ తరపున సేకరించినరూ.10 వేలను గ్రూప్ అడ్మిన్ ముక్కెర సంపత్ కుమార్ మరణించిన సంపత్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "స్నేహితుడు, సామాజిక సేవకుడైన సంపత్ కుటుంబానికి చిన్న సహాయం చేయడం మన బాధ్యతగా భావించాం" అన్నారు. కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు, స్థానిక మిత్రులు పాల్గొన్నారు.